

వారాహి యజ్ఞంలో పాల్గొని పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

వారాహి దేవత ఆశీస్సులు ఉండాలి : మాజీ ఎమ్మెల్యే సునీత

రాజాపేట, డిసెంబర్ 10 : కోరిన కోరికలు తీర్చే అపార శక్తివంతమైన వారాహి దేవత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ మంగళవారం చేపట్టిన వారాహి యజ్ఞంలో ఆమె పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలని కోరారు. ఈ సందర్భంగా గొంగిడి సునీతకు బీఆర్ఎస్ యువజన నాయకుడు మహేందర్‌గౌడ్ వారాహి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలమణి, నాయకులు వీరేశం, ధర్మేందర్ సింగ్, కనకయ్య, మహేందర్‌గౌడ్, రాజు, జశ్వంత్ పాల్గొన్నారు.

గీత కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

● గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు విజయకుమార్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు విజయకుమార్‌గౌడ్

యాదగిరిగుట్ట, డిసెంబర్ 10 : కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికెట్టి విజయకుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని గౌడ సత్రం భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేర్చాలన్నారు. జనగం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టి మాట నిలబెట్టుకోవాలని, ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. 10వేల మంది గీత కార్మికులకు మాత్రమే సేఫ్టీ మోకులు ఇచ్చారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.18 లక్షల మంది వృత్తిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో బెల్టు షాపులను తొలగించి కల్లు గీత వృత్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హామీలను అమలు చేయాలని కోరుతూ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. సమావేశంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రం దుర్గ గౌడ్, నాయకులు మూల వెంకటేశ్వర్‌గౌడ్, నారాయణగౌడ్, భిక్షయ్యగౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, అశోక్‌గౌడ్, నారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రంగన్న గౌడ్, రాజన్నగౌడ్, పరశురాములు గౌడ్, నరేందర్‌గౌడ్, సోమన్న పాల్గొన్నారు.

కోర్టు భవనాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

నిడమనూరు కోర్టు స్థలం నక్షాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నిడమనూరు, డిసెంబర్ 10 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పక్కా భవనాన్ని అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. కోర్టుకు కేటాయించిన ఎన్ఎస్పీ స్థలంలో అక్రమ నిర్మాణాలను పరిశీలించి వివరాలను తాసీల్దార్ జంగాల కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. కోర్టు భవనం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ కట్టడాలను తక్షణం తొలగించాలని అధికారులను ఆదేశించారు. నక్షాను పరిశీలించి కోర్టు నిర్వహణకు అడ్డంకులు లేకుండా అక్రమ నిర్మాణాల తొలగింపునకు నీటిపారుదల శాఖ తగు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట నీటిపారుదల శాఖ డీఈ, ఎస్.శ్రీనివాస్, ఏఈ ప్రవీణ్‌రాజు, ఏజీపీ ఉన్నం చిన్నవీరయ్య, ఎస్ఐ. గోపాల్‌రావు, గిర్దావర్ దాడి రాజిరెడ్డి, న్యాయవాది బొల్లం శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల విజేతల్లో మండల విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 : తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి జిల్లా స్థాయిలో నల్లగొండలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మాని స్ఫూర్తి విద్యాలయ విద్యార్థులు సీనియర్, జూనియర్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. సీనియర్ విభాగంలో కుక్కల శర్వాణి ప్రథమ, చెరుకు వైష్ణవి ద్వితీయ, జూనియర్ విభాగంలో బసిరెడ్డి లక్ష్మి శృతిక ప్రథమ, బుర్రి వైభవ్ ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఇన్‌చార్జి సేవాలాల్ నాయక్, స్ఫూర్తి విద్యాలయ ప్రిన్సిపాల్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, న్యాయ నిర్ణేతలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మండలానికి నూతన పీహెచ్‌సీ మంజూరు

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 10 : మండలంగా ఏర్పాటై 8 సంవత్సరాల తరువాత ప్రభుత్వం తిరుమలగిరి సాగర్‌కు నూతన పీహెచ్‌సీని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో పీహెచ్‌సీ లేక ప్రజలు అవస్థలు పడుతూ ఇతర మండలాలకు వెళ్లి వైద్య సేవలు చేయించుకుంటున్నారు. ఇన్నాళ్లకు పీహెచ్‌సీ మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్

ఆత్మకూరు(ఎం) : అరెస్ట్ అయిన ఆశ కార్యకర్తలు

రాజాపేట పోలీస్ స్టేషన్‌లో ఆశ వర్కర్లు

రాజాపేట/ ఆత్మకూర్(ఎం)/ గుండాల, డిసెంబర్ 12 : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశ వర్కర్లను మంగళవారం పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేశారు. వారిని స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలించారు. రాజాపేటలో ఆశ వర్కర్లు కృష్ణలీల, లక్ష్మీప్రసన్న, ఆత్మకూరు(ఎం)లో సరిత, షాహీన్, భాగ్యమ్మ, శిరీష, పద్మమ్మ, గుండాలలో ఆవుల సుజాత, మహేశ్వరి, రేణుక, భాగ్య, అయిలమ్మ, కళమ్మ, సుమలత, జయలక్ష్మి, అరుణ, మంజుల, వీరలక్ష్మిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం గుండాల మండల అధ్యక్షురాలు కాసం శోభ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. నెలకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం, హెల్త్ కార్డు, చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

పాలిటెక్నిక్ కళాశాలలో పోలీస్ ఆయుధ ప్రదర్శన

పోలీసులు ప్రదర్శించిన ఆయుధాలు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 10 : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో పోలీస్ ఆయుధాల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, ప్రాముఖ్యతను విద్యార్థులు, సిబ్బందికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ వినోద్ గోపి వివరించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు డి.వెంకటేశ్వర్లు, శాఖాధిపతులు ఎన్.రామానాయుడు, పి.రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ జగన్నాథరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యాదగిరిరెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

తుర్కపల్లిలో కవాత్ నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది

తుర్కపల్లి, డిసెంబర్ 10 : చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ తకియొద్దీన్ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు మండల కేంద్రంలో మంగళవారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, స్థానిక పోలీస్‌లు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల్లో విశ్వాసాన్ని నింపడం, మత సామరస్యాన్ని పెంపొందించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం కవాతు లక్ష్యమన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు పరిశీలన

బొమ్మలరామారం, డిసెంబర్ 10 : మండలంలోని హాజీపూర్ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇండ్లను తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 16న అసెంబ్లీ ముట్టడి : పీవైఎల్

సమావేశంలో మాట్లాడుతున్న పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10 : రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం అమ్మకాలతో యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాలను నిర్మూలించకుంటే ఈ నెల 16న అసెంబ్లీ ముట్టడి చేపడుతామని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల అమ్మకాల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో పేదలకు సరైన వైద్యం అందడం లేదని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. ఉద్యోగాల ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేసి ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, నాయకులు పగడాల శివ, బాల కృష్ణ, వెంకటేశ్, కృష్ణ, మోహన్‌రెడ్డి, నవీన్, కిశోర్, బుచ్చయ్య, బాలనర్సింహ పాల్గొన్నారు.

గుట్టలో ఇస్త్రీ షాప్ దగ్ధం

యాదగిరిగుట్ట, డిసెంబర్ 10 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇస్త్రీ షాప్ దగ్ధమైన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని ఎస్సీ కాంప్లెక్స్‌లో కొన్నేండ్లుగా పట్టణానికి చెందిన భిక్షపతి బట్టలు ఇస్త్రీ చేసి జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే రాత్రి బంద్ చేసి మంగళవారం ఉదయం తెరిచి చూడగానే షాపులో ఉన్న ఇస్త్రీ పెట్టెతో పాటు ఇతర సామగ్రి దగ్ధమయ్యాయి. షాపు కాలిపోవడంతో తన జీవనాధారం కోల్పోయానని నిర్వాహకుడు ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. వారు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించి బాధితుడికి ఓదార్చారు.

చోరీకి గురైన ఆటోలు పట్టుకున్న పోలీసులు

పోలీసులు పట్టుకున్న నేరస్తుడు, స్వాధీనం చేసుకున్న ఆటోలు

ఆలేరు టౌన్, డిసెంబర్ 10 : ఆలేరు పట్టణంలో మూడు ఆటోలను గుర్తు తెలియని వ్యక్తులు వారం క్రితం చోరీ చేశారు. ఆటో యజమాని సాయిగూడెం గ్రామానికి చెందిన మద్దెపాక నరేశ్ ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు విచారించి వేరే జిల్లాలో ఆటోలను స్వాధీనం చేసుకొని నీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేశారు. బాల నేరస్తులను కోర్టుకు పంపారు. ఏసీపీ రమేశ్ మంగళవారం కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, మేది మహేశ్‌ను అభినందించారు. వారి వెంట సీఐ కొండల్ రావు, ఎస్ఐ రజనీకర్, జైపాల్, యాదగిరి, యాకూబ్ ఉన్నారు.

ఇంటి ముందు నిలిపిన ఆటో చోరీ

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 10 : రోజు మాదిరిగానే ఇంటి ముందు తాళం వేసిన ఆటో తెల్లవారుజామున లేచి చూసేసరికి చోరీకి గురైంది. ఈ సంఘటన భువనగిరి పట్టణ పరిధి రాయగిరిలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయగిరికి చెందిన ఆటోడ్రైవర్ దంతూరి భాస్కర్ గౌడ్ రోజు మాదిరిగానే తన ఆటోను సోమవారం రాత్రి 9గంటల సమయంలో ఇంటి ముందు నిలిపి తాళం వేసి నిద్రపోయాడు. మంగళవారం ఉదయం 4గంటలకు వచ్చి చూసేసరికి ఆటో కనిపించకపోవడంతో సమీపంలోని ప్రదేశాల్లో ఎంత వేతికినా కనిపించలేదు. దాంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌హెచ్‌ఓ వి.సంతోష్ కుమార్ తెలిపారు.

క్రీడల్లో ఉత్తమ నైపుణ్యం సాధించాలి

● మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్య

భూదాన్ పోచంపల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీపీఓ సునంద

తుర్కపల్లి, డిసెంబర్ 10 : క్రీడల్లో యువతీ, యువకులు, విద్యార్థులు ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి భవిష్యత్తులో జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేశ్, ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి, ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

వలిగొండ, డిసెంబర్ 10 : శారీరక దృఢత్వంతోపాటు మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మండల ప్రత్యేకాధికారి జగన్నాథం అన్నారు. మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడోత్సవాలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ యువత క్రమశిక్షణతో సాధన చేసి క్రీడల్లో ప్రతిభను చాటి మండల, జిల్లా స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడోత్సవాల అధికారి ధనుంజయ, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10 : మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల, మున్సిపాలిటీ స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను డీపీఓ, మండల ప్రత్యేకాధికారి సునంద మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ఎంపీఓ మజీద్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, పీఈటీలు ఉపేందర్, వెంకట్రామిరెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, సత్యవతి పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలు ప్రారంభం

బీబీనగర్, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి జాకీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న కందుకూరి సోమన్న

చౌటుప్పల్, డిసెంబర్ 10 : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. చౌటుప్పల్ మార్కెట్ యార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మార్పీస్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బొడ్డు శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర గౌతమ్, ఉపాధ్యక్షుడిగా చీమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎర్ర శంకర్, కార్యదర్శిగా గుడ్డేటి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా బొడ్డు గణేశ్ ఎన్నికయ్యారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, సీనియర్ నాయకులు బోయ రామచందర్, దేవేందర్, వెంకటేశ్ మహాజన్, లింగస్వామి పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే డిమాండ్ల సాధన : టీఎస్ యూటీఎఫ్

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదయ్య

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 10 : ఐక్య పోరాటాల ద్వారా డిమాండ్లను సాధించుకోవచ్చని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు అన్నారు. కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు మంగళవారం వారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఉద్యోగులకు వేతనాల పెంపు, రెగ్యులరైజేషన్ చేపట్టాలన్నారు. ఏండ్ల తరబడి రెగ్యులర్ ఉద్యోగులతోపాటు వెట్టి చాకిరి చేస్తున్నా పట్టించుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను యూనియన్ రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి, వివిధ విభాగాల్లోని ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

వలిగొండ, డిసెంబర్ 10 : మండలంలోని అరూరు గ్రామానికి చెందిన ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరూరు గ్రామానికి చెందిన జక్కుల మహేశ్ మొదటి భార్య చనిపోవడంతో సువర్ణ అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్యకు ఇద్దరు పిల్లలతోపాటు రెండో భార్యకు హన్సిక అనే అమ్మాయి, శ్రీనివాస్ అనే అబ్బాయి ఉన్నారు. కుటుంబ సమస్యల కారణంగా సువర్ణ సోమవారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన ఇద్దరు పిల్లలతో వెళ్లిపోయింది. ఎక్కడ వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో మహేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

బెల్టు షాపులను నియంత్రించాలి : సీపీఎం

రామన్నపేట, డిసెంబర్ 10 : పట్టణంలో విచ్చలవిడిగా వెలిసిన బెల్టు షాపులను బంద్ చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఎం నాయకులు కోరారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హన్మంతు, పట్టణ కార్యదర్శి మునుకంట్ల లెనిన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాడవాడలా బెల్టుషాపులు వెలువడటంతో యువత మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. బెల్టుషాపుల నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, అప్పం సంతోష్, సత్యం, రమేశ్ పాల్గొన్నారు.

మానవ నిర్మిత గొప్పరాతి కట్టడం నాగార్జునసాగర్

పైలాన్‌కాలనీలో శంకుస్థాపన పిల్లర్ వద్ద మాట్లాడుతున్న ఎస్ఈ శ్రీధర్‌రావు

నందికొండ, డిసెంబర్ 10 : ఆధునిక దేవాలయంగా పేరొందిన నాగార్జునసాగర్ డ్యామ్ మానవ నిర్మిత గొప్ప రాతి కట్టడం అని ఎన్నెస్పీ ఎస్ఈ శ్రీధర్‌రావు అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు పునాది వేసి నేటికి 69వ సంవత్సరాలు పూర్తి చేసుకొని 70వ వసంతంలోకి చేరడంతో పైలాన్‌కాలనీలోని డ్యామ్ శంకుస్థాపన పిల్లర్ వద్ద మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1955లో నాగార్జునసాగర్ డ్యామ్‌కు పనులు ప్రారంభమై 12 సంవత్సరాలపాటు నిరంతరంగా కొనసాగాయని, సుమారు 40 వేల మంది కార్మికులు పనిచేశారని తెలిపారు. ఈఈ మల్లికార్జున మాట్లాడుతూ 69 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా వరదలను తట్టుకుంటూ డ్యామ్ పటిష్టంగా ఉందని, డ్యామ్ నిర్వహణను సమర్థవంతంగా చేపడుతున్న ఇంజినీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అంతకు ముందు అమర వీరుల స్తూపం, డ్యామ్ నిర్మాణ ఇంజినీర్ మీర్‌జాఫర్ అలీ విగ్రహానికి పూలమాల వేశారు. డీఈలు శ్రీనివాస్, ఏఈలు కృష్ణయ్య, నర్సింహమూర్తి, సత్యనారాయణ, ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాస్, ఎన్నెస్పీ సిబ